రిపోర్టబుల్

భారత సర్వోన్నత న్యాయస్థానం

సివిల్ అప్పీల్లేట్ జూరిస్డిక్షన్

క్రిమినల్ అప్పీల్ నెం. 1421/2015

నందలాల్ మరియు ఇతరులు ...

అప్పీలుదారు

వర్సెస్

చత్తీస్ గఢ్ రాష్ట్రం **...ప్రతివాదులు**

తో

క్రిమినల్ అప్పీల్ నెం.1470/2017,

క్రిమినల్ అప్పీల్ నెం. /2023

(ఎస్ ఎల్ పి (క్రిమినల్) నెం 6134 -6135/2019 నుండి ఉద్భవించినది)

తీర్పు

గౌరవ న్యాయమూర్తి బి.ఆర్. గవై.

1. 2019 నాటి ఎస్ఎల్పి (క్రిమినల్) నెం.6134-6135 ను కోర్టు అనుమతించింది.

2. తేదీ 11.11.2014 న బిలాస్ పూర్ లోని చత్తీస్ గఢ్ హై కోర్టు డివిజన్ బెంచ్ తేదీ 24 మే 2008 న బలోడా బజార్, జిల్లా రాయ్ పూర్, చత్తీస్ గఢ్ యొక్క రెండవ అదనపు జిల్లా కోర్టు (ఇకపై " విచారణ కోర్టుగా" ప్రస్తావించడం జరుగుతుంది. ఈ కేసులోని అప్పీలుదారులను మిగతా ముద్దాయిలను భారత శిక్షాస్మృతి సెక్షన్ 302 ప్రకారం యావజ్జీవ కారాగార శిక్ష వేయడాన్ని దృవీకరించి తీర్పును వెలువరించడం జరిగింది హై కోర్టు వారి తీర్పును గర్విస్తూ ప్రస్తుతం అప్పీల్ వేయడం వేయడం జరిగింది.

3. రికార్డులో సేకరించి ఉన్న సమాచారం ప్రకారం ప్రాసిక్యూషన్ వారి కథనం క్లుప్తంగా ఈ విధంగా ఉంది :

> “తేదీ 11.11.2006 న రాత్రి 7.30 ప్రాంతంలో 11 వ నిందితుడు నరేశ్ కుమార్, ఆత్మరామ్ పై (PW -1) దాడి చేశాడు. ఆ దాడి తరువాత ఆత్మరామ్ సుహిల పోలీస్ స్టేషన్ కి దరఖాస్తు ఇవ్వడానికి వెళ్లారు. ఆ తరువాత 11 వ నిందితుడైన నరేశ్ కుమార్ మరియు మిగతా ముద్దాయిలు చట్ట విరుద్ధమైన సముహంగా ఏర్పడి సాయుధులై మారణాయుధాలతో మృతుడైన కార్తీక్రమ్ ఇంటిలోనికి ప్రవేశించి, కార్తీక్రమ్ మంగ్తీన్ బాయి (PW-2) ను మరియు ఖోమ్ లాల్ (PW-9) పై దాడి చేసి కొట్టారు. ఆ దాడి ఫలితంగా కార్తీక్రమ్ అక్కడికక్కడే చనిపోయారు. తదుపరి మృతుని భార్యయైన మంగ్తీన్ బాయి (PW-2), కొడుకైన ఖోమ్ లాల్ (PW-9) మరియు కోడలు పూర్ణిమ బాయి (PW-13), పొరుగింటి వాళ్ళు బలిరామ్ సాహు (PW-3) మరియు జీవన్ లాల్

(PW-6) వైద్యుడి చూపించుకోవాలని వెళ్లారు. అక్కడి వైద్యుడు పోలీసు స్టేషన్ రిపోర్ట్ ఇస్తే కానీ వైద్యం చేయనని చెప్పారు. అందువలన ఒక జీప్ అద్దెకు తీసుకొని పోలీసు స్టేషన్ కి వెళ్లారు. మౌఖిక రిపోర్ట్ ఆధారంగా లిఖిత నివేదిక (Ex. P-10) తయారు చేయడం జరిగింది. తదుపరి ప్రథమ సమాచార నివేధిక (క్లుప్తంగా ఎఫ్ఐఆర్) రెజిస్టరు చేయబడినది.

4. ప్రథమ సమాచార నివేదిక ఆధారంగా ఇన్స్పెక్టర్ కమల్ సింగ్ (PW 14) దర్యాప్తు ఆధికారి, దర్యాప్తు చేశారు. దర్యాప్తు పూర్తి అయిన తరువాత సెషన్స్ జడ్జి ముందు 12 మంది ముద్దాయిలపై జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్, బలోడా బజార్ లో చార్జిషీట్ దాఖలు చేశారు.

5. విచారించిన గౌరవ న్యాయమూర్తి, తేదీ 24.05.2008 న తన తీర్పులో పైన పేర్కొన్న ముద్దాయిలను దొషులుగా నిర్ధారించారు హై కోర్టు డివిజన్ బెంచ్ తేదీ 11.11.2014 నాటి తీర్పు మరియు ఉత్తర్వులు ద్వారా నిందితులు దాఖలు చేసిన అప్పిళ్లను కొట్టివేసింది దీన్ని సవాలు చేస్తూ నాలుగు అప్పిళ్లను దాఖలు చేయబడ్డాయి, వాటిలో ముద్దాయి లు 8 – 10 నందలాల్ భగవత్ మరియు రామ దులాల్ క్రిమినల్ అప్పీల్ 1421 ఆఫ్ 2015, 12 వ ముద్దాయి పల్టన్ జంగ్డే క్రిమినల్ అప్పీల్ 1422 of 2015 5 నుండి 7 వ ముద్దాయిలైన చర్ను జంగ్డే, ఛాన్ను జంగ్డే మరియు చరణ్దాస్ జంగ్డే క్రిమినల్ అప్పీల్ నెం.1470/2017 వేయడం జరిగింది మరియు SLP(క్రిమినల్) 6134-6135/2019 లోని అప్పీళ్ళ లను

ముద్దాయిలైన 1 నుండి 4 మరియు 11 తులసి జండ్డే, సురేశ్ జండ్డే, దినేష్ జండ్డే, రూపేశ్ జండ్డే మరియు నరేశ్ కుమార్ వేయడం జరిగింది.

6. అప్పీల్ విచారణలో ఉండగా 12 వ ముద్దాయి అయిన పల్టన్ జండ్డే మరణించడం వలన CA No. 1422/2015 ని తేదీ 13.01.2023 న ఈ కోర్టు ఉత్తర్వు ద్వారా రద్దు కాబడినది. నాటి ఎస్ఎల్పీ (క్రిమినల్) నెం.6134-6135/2019 నుంచి దాఖలైన అప్పీళ్లలో నిందితులుగా ఉన్న తులసి జండ్డే, సురేశ్ జండ్డే, దినేశ్ జండ్డే, రూపేష్ జండ్డే, చన్ను జండ్డే, క్రిమినల్ అప్పీల్ నంబర్ 1470/2017 లో అప్పీలుదారుగా ఉన్న చరణ్దాస్ జండ్డే ఇప్పటికే శిక్ష కాలం పూర్తయిన తర్వాత విడుదలయ్యారు. అందువల్ల, ప్రస్తుతం విచారణ క్రిమినల్ అప్పీల్ నెంబరు 1421/2015 లోని అప్పీలుదారుల గురించి మరియు ఎస్ఎల్పీ (క్రిమినల్) నెం.6134-6135/2019 లోని నరేష్ కుమార్ కు సంబంధించినది.

7. నిందితులైన నెం.8 నుంచి 10 వరకు తరపున హాజరైన న్యాయవాది శ్రీ వికాస్ ఉపాధ్యాయ్, అమికస్ క్యూరీ శ్రీ రంజిత్ బి.మరార్, ప్రతివాది-రాష్ట్రం తరపున వాదించిన న్యాయవాది శ్రీ సుమీర్ సోధి వాదనలు విన్నాం.

8. 8 నుంచి 10 వరకు ఉన్న ముద్దాయిలు అనగా నంద లాల్, భగవత్, రామ్దులార్ పేర్లను ఏ ఒక్క పత్రాలలో ముఖ్యంగా వీలిన పంచనామా, శవ పంచనామా మరియు స్థల పంచనామా వంటి వాటిలో ప్రస్తావించలేదని శ్రీ ఉపాధ్యాయ్ విన్నవించారు. ఆయన మరలా మిగతా ముద్దాయిల పేర్లు పైన చెప్పబడిన పత్రాలలో ప్రత్యేకంగా ప్రస్తావించినట్లు కానీ 8 నుంచి 10

మంది ముద్దాయిల పేర్లను ప్రస్తావించలేదని అన్నారు. ఈ ముగ్గురు నిందితుల పేర్లు ఎఫ్ఐఆర్లో కనిపించడం ఇదే తొలిసారి అని అన్నారు. తేదీ 03.11.2006 న రాత్రి 08.30 గంటలకు ఈ ఘటన జరిగినప్పటికీ, తేదీ 04.11.2006 న తెల్లవారు జామున 03.10 గంటలకు ఎఫ్ఐఆర్ నమోదైందని, ఇది ఎఫ్ఐఆర్ కల్పిత పత్రం అనే అనుమానాన్ని కలిగిస్తుందని, అసలు ఎఫ్ఐఆర్ ను ప్రాసిక్యూషన్ దాచిపెట్టిందని న్యాయవాది వాదించారు. ఎఫ్ఐఆర్ నమోదు చేయడంలో జరిగిన తీవ్ర జాప్యాన్ని కూడా ప్రాసిక్యూషన్ వివరించలేదని ఆయన పేర్కొన్నారు. ముగ్గురు సాక్షులు అనగా మంగ్తిన్ బాయి (పిడబ్ల్యు-2), ఖోమ్లాల్ (పిడబ్ల్యు-9), పూర్ణిమా బాయి (పిడబ్ల్యు-13) ఆసక్తిగల సాక్షులని మరియు వారి యొక్క వాంగ్మూలము కూడా పరస్పర విరుద్ధంగా ఉందని న్యాయవాది వాదించారు. కేవలం ఆసక్తిగల సాక్షుల సాక్ష్యం ఆధారంగానే తీర్పు చెప్పబడినది అని, వారి సాక్ష్యం సమర్ధనీయమైనది, నమ్మదగినది కాదని మరియు యొక్క సాక్ష్యాన్ని ధృవీకరించి అదనపు సాక్ష్యాధారాలు ఉంటే కానీ ఆ సాక్ష్యం నిలువదని విన్నవించారు.

9. ముగ్గురు ప్రత్యక్ష సాక్షులు అనగా మంగ్తిన్ బాయి (పిడబ్ల్యు-2), ఖోమ్లాల్ (పిడబ్ల్యు-9), పూర్ణిమా బాయి (పిడబ్ల్యు-13) యొక్క సాక్ష్యం ప్రస్తుత అప్పీలుదారులపై కేవలం ఆరోపణలు మాత్రమే చేశారని, వారిపై ఏ విధమైన ప్రత్యేక బహిరంగ చర్యలేవీ ప్రస్తావించలేదని శ్రీ ఉపాధ్యాయ్ పేర్కొన్నారు. ఈ సంఘటన రాత్రి సమయంలో జరిగిందని, విద్యుత్ కోత కూడా జరిగిందని అంగీకరించారని న్యాయవాది విన్నవించారు. కావున చంద్రకాంతిలోను, దీపపు వెలుతురులోను సంఘటనను చూశామని చెప్పిన ముగ్గురు సాక్షుల వాంగ్మూలాలు నమ్మదగినవిగా లేదని చెప్పక

తప్పదన్నారు. పిడబ్ల్యు-9 తాను స్వయంగా ధాన్యం దుకాణంలో (కోఠి) దాక్కున్నానని అంగీకరించినందున, అతను ఈ సంఘటనను ప్రత్యక్షంగా చూడటం అసాధ్యం అని అన్నారు.

10. నిజానికి 11వ నంబర్ నిందితుడు నరేష్ కుమార్ కు తీవ్ర గాయాలయ్యాయని శ్రీ మరార్ తెలిపారు. నిందితుడు నెం.11 నరేష్ కుమార్ తల, ఎడమ కాలు చీలమండ, కుడి చేతి మధ్య వేలికి గాయాలయ్యాయని పీడబ్ల్యూ-14, దర్యాప్తు చేసిన అధికారి (IO) అంగీకరించినట్లు చెప్పడం జరిగింది. నిందితుడు నెం.11 నరేష్ కుమార్ కు తీవ్ర గాయాలయ్యాయని, ఫిర్యాదు చేసేందుకు సుహేలా పోలీస్ స్టేషన్ కు వెళ్లినట్లు ట్రయల్ కోర్టు కూడా గుర్తించిందని తెలిపారు. సదరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, చికిత్స నిమిత్తం భట్పారా ఆస్పత్రికి తరలించారు. నిందితుడు నెం.11 నరేష్ కుమార్ కు తగిలిన గాయాల గురించి ప్రాసిక్యూషన్ ఇవ్వలేదు కావున ప్రాసిక్యూషన్ వారు నిందితుడు నెం.11 నరేష్ కుమార్ నుంచి అందిన సమాచారాన్ని దాచిపెట్టారని విన్నవించడం జరిగింది. నిందితుడు నెం.11 నరేష్ కుమార్ కు తీవ్రంగా గాయపడినాక మృతులైన వారు మరియు పీడబ్ల్యూ 2, 9 మరియు 13పై దాడి చేశారనుట అసంభవమని చెప్పబడినది.

11. దీనికి విరుద్ధంగా ముగ్గురు ప్రత్యక్ష సాక్షులు అప్పీలుదారులందరిని ఇరికించారని శ్రీ సోధి పేర్కొన్నారు. ముఖ్యంగా పీడబ్ల్యూ 2 మరియు 9లు ప్రస్తుత పిటిషనర్లను ప్రత్యేకంగా ఇరికించాయని విన్నవించారు. ముగ్గురూ ప్రత్యక్ష సాక్షులు గ్రామీణ ప్రాంతవాసులేనని అన్నారు. అందువల్ల, వారి సాక్ష్యాలలో కొన్ని వ్యత్యాసాలు ఉన్నంత మాత్రాన వారి సాక్ష్యాలను

తిరస్కరించడము తగదు. ఆయన మరలా కేవలం ఆసక్తిగల సాక్షులు అయినంత మాత్రాన వారి సాక్ష్యాలు నమ్మదగినది, విశ్వసనీయమైనవి మరియు సహేతుకమైనవిగా వారి సాక్ష్యాలను తిరస్కరించలేమని ఆయన విన్నవించారు. ఏదేమైనా, సాక్షులు గాయపడిన వారు కావున సంఘటనా స్థలంలో వారు ఉండడం లేదని శ్రీ సోధి విన్నవించారు. కేవలం ఎఫ్ఐఆర్ నమోదు చేయడంలో కొంత జాప్యం జరిగిందనే కారణం వలన సహేతుకమైన సందేహానికి మించి నిరూపించబడిన ప్రాసిక్యూషన్ వారు కేసును తిరస్కరించడం తగదన్నారు.

12. ఈ న్యాయస్థానం యొక్క వివిధ తీర్పులపై ఆధారపడిన శ్రీ సోధి, ఐపిసి సెక్షన్ 302 మరియు 149 కింద శిక్ష విడించబడాలంటే, నిం దితుడు చట్టవిరుద్ధంగా సమావేశమైన సభ్యుడా లేదా అనేది ముఖ్యం, అతను నిజంగా నేరంలో చురుకుగా పాల్గొన్నాడా లేదా అనేది కాదు. కేవలం నిందితునిపైన ఉన్న గాయాల గురించి వివరించకపోవడం ప్రాసిక్యూషన్ కేసు వ్యర్థమాని చెప్పలేమన్నారు.

13. ఇరుపక్షాల న్యాయవాదుల సహాయంతో, మేము రికార్డులో ఉన్న సారాంశాన్ని పరిశీలించాము.

14. మృతుడైన కార్తీక్రమ్ మరణం వైద్య సాక్ష్యం ప్రకారం హత్యేనన్నది నిర్వివాదాంశము. పిడబ్ల్యు 2 మరియు 9 పైనున్న గాయములను కూడా అప్పీలుదారులు తీవ్రంగా ఖండించలేదు.

15. ప్రాసిక్యూషన్ వారి సాక్ష్యం ప్రకారం సంఘటన రెండు భాగాలుగా జరిగినట్లు జరిగినది. మొదటి భాగంలో 11 వ నిందితుడైన నరేశ్ కుమార్ ఆత్మారాం (పిడబ్ల్యు-1)పై దాడి చెయ్యడం, రెండవ భాగం ముద్దాయిలు మృతుడిపై మరియు పిడబ్ల్యు 2, 9 మరియు 13 పై చేసిన దాడి.

ఆత్మారామ్ (పిడబ్ల్యు-1) తన సాక్ష్యంలో, తేదీ 03.11.2006 న, అతను తన ఇంట్లో ఉండగా 11 వ ముద్దాయి నరేష్ కుమార్ తన ఇంటికి వచ్చి తనను తిట్టడం ప్రారంభించాడు. 11 వ నిందితుడు మద్యం మత్తులో ఉన్నాడని PW-1 పేర్కొన్నారు. 4 వ నిందితుడైన నరేశ్ కుమార్ తను కంప్లయింట్ చేయడానికి ఇంటికి వెళ్లారని తరువాత తనను బెదిరించి 5000/- రూపాయలు తీసుకొని మద్యం పంపి ఆ తరువాత PW-1 ను లాఠీ తో కొట్టడం ప్రారంభించాడు. తరువాత 11 వ నిందితుడైన నరేశ్ కుమార్ అను మరలా తన కుటుంబ సభ్యులకి తిరిగి వస్తానని బెదిరించి వెళ్లారు. తరువాత ఆత్మరామ్ (PW-1) తన భార్య, కొడుకు మరియు కూతురుతో కలిసి రిపోర్టు ఇవ్వడానికని సుహేల పోలీస్ స్టేషన్ కి వెళ్ళానాని పేర్కొన్నారు.

16. పోలీస్ స్టేషన్ నుండి తిరిగి వచ్చినాక తన కొడుకు వచ్చి తన తండ్రి హత్యగావింపబడ్డారని చెప్పడాని ఆ తరువాత తను మరలా పోలీస్ స్టేషన్ కి రిపోర్ట్ ఇవ్వడానికి వెళ్లానని ఆత్మరామ్ పేర్కొన్నారు. కాబట్టి, PW-1 రెండవ సంఘటనను చూసిన ప్రత్యక్ష సాక్షి లేదు అని స్పష్టమవుతుంది.

17. మృతుడు కార్తిక్రామ్ భార్య మంగ్తిన్ బాయి (పీడబ్ల్యూ-2), నిందితులంతా తన ఇంట్లోకి ప్రవేశించి దూషించడం ప్రారంభించారని ఆమె తన సాక్ష్యంలో పేర్కొంది. ఆమె భర్త టీవీ ఉన్న గదిలో ఉన్నాడని, నిందితులంతా ఆ టీవీ గదిలో తన భర్తపై దాడి చేయడం ప్రారంభించారు. ఆ తర్వాత వారు ఎవరూ లేని రెండో గదికి వచ్చారు. ఆమె కుమారుడు ధన్ కోఠిలో దాక్కున్నాడు. నిందితులు అక్కడికి వెళ్లి ఆమె కుమారుడిపై దాడి చేయడం ప్రారంభించారు. ఆ తర్వాత ఆమె

తన పొరుగింటి జీవన్ లాల్ సాహు (పీడబ్ల్యూ-6)కు సమాచారం ఇవ్వడానికి వెళ్లింది. అనంతరం పీడబ్ల్యూ 9 మరియు 13 తో కలిసి ట్రాక్టర్లో బలోడా బజార్ కి వెళ్లింది. పోలీసులకు ఫిర్యాదు చేయకపోవడంతో అక్కడ చికిత్స పొందలేకపోయారు. అక్కడి నుంచి జీపు తీసుకుని సుహేలా పోలీస్ స్టేషన్ కు వెళ్లారు. అక్కడి నుంచి వారిని చికిత్స నిమిత్తం భటపారా ఆస్పత్రికి తరలించారు.

18. మంగ్తిన్ బాయి (పిడబ్ల్యు-2) క్రాస్ ఎగ్జామినేషన్ లో, కోర్టుకు హాజరైన నిందితుల బంధువులు మీకు తెలుసా అన్న ప్రశ్నకు ఆమె వారు తనకి తెలుసు కానీ వారి పేర్లు తాను చెప్పలేనని చెప్పింది.

19. ఖోమ్లాల్ (పీడబ్ల్యూ-9) మృతుడు కార్తిక్రామ్ కుమారుడు. అతని సాక్ష్యం కూడా అలాంటిదే. గతంలో ఆత్మారాం (పీడబ్ల్యూ-1)కు సంబంధించిన సంఘటన గురించి ఆయన కూడా సాక్ష్యం చెప్పారు. రాత్రి 08.30 గంటలకు ఆత్మారాం (పిడబ్లు -1) పోలీస్ స్టేషన్ కు వెళ్లిన తరువాత, నిందితులందరూ తన ఇంటికి వచ్చారని అతను పేర్కొన్నారు. నిందితులంతా తన తండ్రి గదిలోకి ప్రవేశించి తన తండ్రిపై దాడి చేయడం ప్రారంభించారని ఆయన పేర్కొన్నారు. దీంతో అతను ధన్ కోఠిలో దాక్కోవడానికి వెళ్లాడు. నిందితులు అక్కడకు వచ్చి అతనిపై దాడి చేయడంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. అనంతరం వారు చికిత్స నిమిత్తం బలోడా బజార్ కు వెళ్లారు. అయితే వారికి చికిత్స చేయడానికి డాక్టర్ నిరాకరించారు. దీంతో వారు సుహేలా పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేశారు. క్రాస్ ఎగ్జామినేషన్ లో తాను దాఖలు చేసిన వీలిన నివేదికలో నిందితులు 8 నుంచి 10 పై నంద్ లాల్, భగవంత్, రామ్దులార్ల ప్రస్తావన లేదని

అంగీకరించాడు. కానీ తాను పోలీస్ వారికి అన్నీ అన్ని వివరాలు పోలీసులకు పొందుపరిచానని పోలీస్ వారే వారి పేర్లు ఎందుకు లేవో చెప్పగలరని అన్నాడు.

20. పూర్ణిమ (పిడబ్లు -13), ఖోమాల్ (పిడబ్లు -9) భార్య, ఆత్మారాం (పిడబ్లు-1) సుమారు రాత్రి 7:00 గంటలకు ఫిర్యాదు చేయడానికి పోలీస్ స్టేషన్ కు వెళ్తున్నదని పేర్కొంది. రాత్రి 8:00 గంటల నుండి 8:30 గంటల మధ్య, నిందితులు చరణ్దాద్ జండ్డే, తులసి జండ్డే, చార్ను జండ్డే, భగవత్ తదితరులు తమ ఇంటికి వచ్చారని, అక్కడ వారు మొదట తన అత్త మంగ్తిన్ బాయి (పిడబ్లు -2) పై కర్రతో దాడి చేశారని ఆమె పేర్కొంది. ఆ తర్వాత మంగ్తిన్ బాయి (పీడబ్ల్యూ-2) మరియు ఖోమ్లాల్ (పీడబ్ల్యూ-9) చెప్పిన కథనమే మరలా ఆమె చెప్పడం జరిగింది.

21. నేర విచారణా ప్రక్రియ సెక్షన్ 313 లో నిందితుడు నం.11 నరేష్ కుమార్ ప్రత్యేకంగా ఆత్మారాం (పిడబ్లు-1) చేసిన దాడి వలన తనకు తీవ్ర గాయాలయ్యాయని, ఆ తరువాత తాను పోలీస్ స్టేషన్ కి 7 వ నిందితుడు చార్ను జండ్డే, 12 వ నిందితుడు పల్తాన్ జండ్డే, అశ్విని మరియు వినోద్లు వెళ్ళగా అతనిని భటపారా ఆస్పత్రికి అశ్విని చికిత్స నిమిత్తం తరలించారని వివరణ ఇచ్చారు.

22. నిందితుడు నెం.11 నరేష్ కుమార్ కు డాక్టర్ అనితా వర్మ (పీడబ్ల్యూ-10) నిర్వహించిన వైద్య పరీక్షలను ప్రస్తావించడం సముచితం. అతడికి తగిలిన గాయాలు ఇలా ఉన్నాయి.

    - "నెత్తిమీద ఎడమ ప్యారిటల్ ప్రాంతంలో 6x1x0.5 సెంటీమీటర్ల గాయం.

- వీపు, ఎడమ భుజం, ఎడమ చేతిపై బహుళ సంకోచాలు, పరిమాణంలో 5 నుండి 20 సెం.మీ పొడవు మరియు శ్వాసలో 2 నుండి 4 సెం.మీ.
- ఎడమ కాలిపై 3x0.5 సెం.మీ రాపిడి.
- ప్రోక్స్ మీద వాపు, సున్నితత్వం మరియు వైకల్యం. కుడి మధ్య వేలి యొక్క ఫలాంక్స్.
- నుదిటిపై 2x0.2 సెం.మీ రాపిడి.
- నుదిటి ఎడమ వైపున 1 x0.2 సెం.మీ రాపిడి.
- కుడి చీలమండపై 2x0.5 సెం.మీ రాపిడి.
- ఎడమ ప్యారిటల్ ఎముక యొక్క పగుళ్లు.
- ఎడమ భుజంలో ఫ్రాక్చర్.
- మధ్య ఉంగరం వేలి యొక్క ప్రాక్సిమల్ ఫలాంక్స్ యొక్క పగుళ్లు.
- జంక్షన్ ఎగువ 1/3 వ మరియు మధ్య 1/3 వ జంక్షన్ వద్ద ఫైబులా యొక్క షాఫ్ట్ పగుళ్లు.

23. విలీన సమాచారం నివేదికలో నంద్ లాల్, భగవత్, రామ్దులార్ పేర్లను, అనగా 8 నుంచి 10 వ నిందితుల పేర్లు ప్రస్తావించబడలేదని పీడబ్ల్యూ-14 దర్యాప్తు ఆధికారి అంగీకరించారు. ఆయన మరలా స్థల పంచనామాలో కూడా వారి పేర్లు ప్రస్తావించలేదని ఆయన అంగీకరించారు. ఆయన తన క్రాస్ ఎగ్జామినేషన్లో 11 వ నిందితుడు నరేష్ కుమార్ తో జరిగిన సంఘటన తేదీ. 03.11.2006 న రాత్రి 08.30 గంటలకు జరిగిందని

ఒప్పుకున్నాడు vide ఎక్స్.డి-9. నిందితుడు నెం.11 నరేష్ కుమార్ తల, ఎడమ కాలు చీలమండ, కుడి చేతి మధ్య వేలికి తీవ్ర గాయాలయ్యాయి. నరేష్ కుమార్ ను రాత్రి 11.45 గంటలకు పరీక్ష కోసం పోలీస్ స్టేషన్ నుంచి వైద్యుని వద్దకు తీసుకెళ్ళినట్లు అంగీకరించాడు.

24. తేదీ 03.11.2006 న రాత్రి 11.45 గంటలకు ముందే ఈ ఘటనకు సంబంధించి పోలీసులకు సమాచారం ఉందని పిడబ్ల్యు-14, దర్యాప్తు ఆధికారి యొక్క సాక్ష్యాలను బట్టి తెలుసుకోవచ్చు. ఎఫ్ఐఆర్ నమోదు చేయడంలో జాప్యం చేయడం వలన ప్రాసిక్యూషన్ వైఫల్యం కాదనే విషయంలో సందేహం లేదు. ఎఫ్ఐఆర్ నమోదు చేయడంలో జాప్యం ప్రభావం ఒక్కో కేసు యొక్క వాస్తవాలు మరియు పరిస్థితులను బట్టి ఉంటుంది. ప్రస్తుత కేసులో 11 వ నిందితుడైన నరేశ్ కుమార్ కు తీవ్రంగా గాయాలయ్యాయని ప్రాసిక్యూషన్ వివరించలేదు. నిందితుడైన నరేశ్ కుమార్ మద్యం సేవించి వస్తుండగా ఆత్మరామ్ తనపై దాడి చేశారని ఒక నిర్ధిష్టమైన వాదన తీసుకొనబడినది. ఆ తరువాత అతను నిందితుడు నెం. 7 చార్ను జండ్డే, నిందితుడు నెం.12 పల్టన్ జండ్డే, అశ్విని మరియు వినోద్ లతో కలిసి పోలీసు స్టేషన్ కు వెళ్ళాడు ఆ తరువాత అతన్ని వైద్య చికిత్స నిమిత్తం పంపించారు. నిందితుడు నెం. 11 నరేశ్ కుమార్ గయాలను చూస్తే అతను సంఘటన యొక్క రెండవ భాగంలో పాల్గొనడానికి అవకాశం లేదనిపిస్తోంది. ఆత్మారామ్ (PW-1) అలాగే 11 వ నిందితుడైన నరేశ్ కుమార్ దాఖలు చేసిన మొదటి నివేదికను ప్రాసిక్యూషన్ త్రోక్కి పెట్టడం జరిగింది. నరేశ్ కుమార్ ను రాత్రి 11.45 గంటలకు విచారిస్తే కనీసం 11.00 గంటల

వరకు పోలీసులకు కొంత సమాచారము తెలిసి ఉండాలి దీనితో ఎఫ్ఐఆర్ నమోదు చేయటంలో కనీసం నాలుగు గంటలు ఆలస్యం అయ్యింది.

25. ఎఫ్ఐఆర్ లోని విషయాలను విశ్వసిస్తే ఈ సంఘటన రాత్రి 08.30 గంటల ప్రాంతంలో జరిగింది మరియు గాయపడిన వ్యక్తులు బలోడా బజార్కు రాత్రి 10-11 గంటలకు చేరుకున్నారని, అక్కడ ప్రధమ సమాచార నివేదిక దాఖలు అవుతేగాని తమకు చికిత్స చేయడం జరిగిందని తెలుసుకున్నారు. ఎఫ్ఐఆర్ నమోదు చేయడంలో సుమారు నాలుగైదు గంటల జాప్యం గురించి వివరణ ఇవ్వలేదు. బలొడా బజార్ మరియు సుహేల పోలీస్ స్టేషన్ మధ్యదూరం సుమారు 15 కిలో మీటర్లు. ఈ రెండు ప్రదేశాలను కలుపుతూ అన్నీ వాతావరణాలతో నడిచే రహదారి ఉందని రికార్డులో సమాచారముంది. అందువల్ల బాలొడ బజార్ నుండి సుహేల పోలీస్ స్టేషన్ ను చేరుకొనటానికి దాదాపు 30 నుండి 40 నిమిషాలు పడుతుంది. ఎఫ్ఐఆర్ నమోదు చేయడంలో నాలుగు గంటలు ఆలస్యానికి అసలు వివరణ ఇవ్వబడలేదు.

26. నిందితుడు నెం.11 నరేశ్ కుమార్ కు తగిలిన గాయాలను వివరించకపోవడానికి సంబందించిన విషయాన్ని మొదట పరిశీలిస్తాము. లక్ష్మి సింగ్ మరియు ఇతరులు వర్సెస్ స్టేట్ ఆఫ్ బిహార్ ఐపిసి 302 r/w 149 కింద నేరారోపణ జరిగి శిక్ష పడినందు వలన ఈ కోర్టు ఎఫ్ఐఆర్ నమోదు చెయ్యడంలో జరిగిన జాప్యం పరిగణలోకి తీసుకున్నాము. ఈ విషయం పై ఈ కోర్టు లోగడ వెలువరించిన తీర్పులను ఉదహరిస్తూ ఈ విధంగా పేర్కొన్నారు:

"...12 ఒక హత్య కేసులో సంఘటన సమయంలో లేదా వాగ్వాదం సమయంలో నిందితుడికి తగిలిన గయాలను వివరించకపోవడం అనేది చాలా ముఖ్యమైన అంశం అని మాకు అనిపిస్తుంది, దీని నుండి కోర్టు ఈ క్రింద చెప్పిన విధంగా భావించవచ్చు.

1. ప్రాసిక్యూషన్ సంఘటన యొక్క పుట్టుక, ఆరంభాన్ని త్రొక్కిపెట్టి నిజమైన కథనాన్ని సమర్పించలేదని;
2. సాక్షులు ముద్దాయి ఒంటిమీద నున్న గాయాలు లేదనడం వలన వారు ఒక ముఖ్యమైన అంశంపై అబద్దమడుతున్నారు. అందువలన వారి సాక్ష్యం నమ్మదగినది కాదు.
3. ఒకవేళ నిందితుడి గయాలపై వివరణ ఇచ్చే ప్రతివాది కథనం ఉంటే ప్రాసిక్యూషన్ కేసుపై అనుమానం వచ్చే ఆస్కారం కనిపిస్తుంది.

ప్రాసిక్యూషన్ నిందితుడి పై నన్ను గాయాలపై వివరణ ఇవ్వటం విస్మరించటం, పక్షపాతం మరియు శతృత్వం గల సాక్షులు మరియు ప్రతివాద కథనం సహేతువుగా ఉన్నప్పుడూ, ప్రాధాన్యతను సంతరించుకొంటుంది. ప్రస్తుత కేసులో ఆపేక్షదారైనా దశరద్ సింగుకు తీవ్రమైన గాయాలు అయ్యాయని ప్రాసిక్యూషన్ వారు వివరించలేదని నిర్ధారించినప్పుడు PW 1-4 మరియు 6 వరకు చెప్పిన సాక్ష్యాలపై ముఖ్యంగా వారు నిందితులపై గయాలను చూడలేదని అబద్దం.

అబద్దం చెప్పినప్పుడు వారి సాక్ష్యంపై ఆధారపడటం ఇబ్బందికరం అందువల్ల సెషన్స్ న్యాయమూర్తి లేని హై కోర్టు వారు లేని ప్రాసిక్యూషన్ వారి ఈ యొక్క ముఖ్యమైన లోపాన్ని గాని పరిగణలోనికి తీసుకోలేదు. మేము గుజరాత్ వర్సెస్ బాయి ఫాతిమా (1975) 2 SCC 7 = 1975 SCC (CRL) 384) లో ప్రాసిక్యూషన్ గాయాలకు వివరణ ఇవ్వకపోవటం వలన ప్రాసిక్యూషన్ కేసుకు నష్టం కలగదని చెప్పడం జరిగింది. నిందితుడికి స్వల్ప గాయాలు తగ్గినపుడు, సాక్ష్యం స్పష్టంగా, కచ్చితమైనది ఉన్నప్పుడూ స్వతంత్రంగా స్థిరంగా ఉన్నపుడు ప్రాసిక్యూషన్ వారు గాయాల గురించి వివరణ ఇవ్వకపోవడం అనే లోపాన్ని అధిగమించినప్పుడు పై సూత్రం వివరిస్తుంది. కానీ ప్రస్తుతం ఉన్న కేసు అటువంటిది కాదు. కాబట్టి హై కోర్టు ఇటువంటి తీవ్రమైన బలహీనతను అసంబద్ద ఉన్న కారణాలపై ప్రక్కకు పెట్టడం జరిగి పొరపాటు చేసింది.

27. గాయాల గురించి వివరణ ఇవ్వకపోవడానికి సంబంధించి ఇదే వైఖమై అభిప్రాయాన్ని ఈ కోర్టు “స్టేట్ ఆఫ్ రాజస్తాన్ వర్సెస్ మధో మరియు ఇతరులు, స్టేట్ ఆఫ్ ఆఫ్ మధ్యప్రదేశ్ వర్సెస్ మిశ్రీలాల్ (మరణించినవారు) మరియు ఇతరులు మరియు నాగరత్నం మరియు ఇతరులు వర్సెస్ రాష్ట్రం (ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ప్రాతినిధ్యం)లతో తీసుకొనడమైనది.

28. నిర్వివాదంగా ప్రస్తుత కేసులో నిందితుడు నెం.11 నరేశ్ కుమార్కు తగిలిన గయాలను చిన్నవిగా లేదా పై పై గాయాలు అని పరిగణించలేము. సాక్షులు కూడా ఆసక్తి కలవారు ఎందుకంటే వారు మృతునికి దగ్గర బందువులు మరియు సర్పంచ్ ఎన్నిక కారణంగా రెండు కుటుంబాలకు మధ్య లోగడ శత్రుత్వం ఉందని రిపోర్టులో ఉంది. రామశిష్ రే వర్సెస్ జగదీష్ సింగ్ లో ఈ కోర్టు పాతవైరము రెండు వైపులా పదునైన కత్తి వంటిదని అభిప్రాయపడ్డది ఒక వైపు అది ఉద్దేశము మరియు తప్పుగా ఇరికించటం అనే వాదాన్ని త్రోసిపుచ్చలేము.

29. మేము ముద్దాయి నెం.11 నరేశ్ కుమార్ యొక్క గాయాలను పరిశీలించడం జరిగింది ఎఫ్ఐఆర్ మ.3.15 గంటలకు కుమార్ దాఖలు చేయడానికి ముందే పోలీస్ వారు 11 వ నిందితుడైన నరేశ్ కుమార్ కు వైద్య పరీక్షలకు తీసుకొని వెళ్ళడం జరిగింది. నిందితుడు నెం 11 నరేశ్ కుమార్ వైద్య పరీక్ష కోసం పంపించిన మెమోలో నిందితుడు పోలీసులు తనపై రాత్రి 8.30 ప్రాంతంలో ఆత్మారాము (PW1) దాడి చేశాడని చెప్పాడని ప్రస్తావించబడినది. నిర్వివాదంగా ప్రాసిక్యూషన్ వారు సంఘటనకు సంబంధించిన ఈ సమాచారాన్ని ప్రక్కకు పెట్టడం జరిగింది. వారు ఆత్మరామ్ దాఖలు చేసిన ఎఫ్ఐఆర్ కూడా త్రొక్కిపెట్టడం జరిగింది. కాబట్టి ప్రాసిక్యూషన్ వారు సంఘటన యొక్క మూలకారణాన్ని దాచి పెట్టడానికి ప్రయత్నించినట్లు విధితమవుతుంది. ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకుని, నిందితుడు నెం.11 నరేష్ కుమార్ కు తగిలిన గాయాల గురించి వివరణ ఇవ్వకపోవడంతో పాటు,

నిందితుడు నెం.11 నరేష్ కుమార్ కు సంశయ లాభానికి అర్హుడని కచ్చితంగా అభిప్రాయపడుతున్నాము.

30. కాబట్టి 3 వ నిందితుడు 8 వ నిందితుడైన నందలాల్, 9 వ నిందితుడైన భాగ్వట్ మరియు 10 వ నిందితుడైన రామదూల యొక్క అప్పీలు మా ముందు మిగిలి ఉన్నాయి. వారి యొక్క కేసును పరిగణనలోకి తీసుకోవాలంటే ఎఫ్ఐఆర్ నమోదు చేయడంలో జరిగిన జాప్యాన్ని పరిగణనలోకి తీసుకోవాలి. ప్రతి కేసులోనూ ఎఫ్ఐఆర్ దాఖలు చేసుకోవటంలో ఆలస్యం అవటం ప్రాసిక్యూషన్ వారి కేసు బలహీనపడింది అని చెప్పడంలో సందేహం లేదు. ఇది ప్రతి కేసు యొక్క వాస్తవాలు మరియు పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది. ప్రస్తుత కేసులో సంఘటన రాత్రి 08.30 గంటలకు జరిగిందని అనుకుంటే క్షతగాత్రులు రాత్రి 10-11 గంటల మధ్య బలోడా బజార్లో ఉన్నారు. బలోడా బజార్ నుండి సుహేలా పోలీస్ స్టేషన్ మధ్య దూరం 15 కిలోమీటర్లు అందువల్ల ఎఫ్ఐఆర్ నమోదు చేయడంలో నాలుగు గంటలు జాప్యం చేయడం ప్రాసిక్యూషన్ వారి కేసు యొక్క ప్రామాణికతపై తీవ్రమైన అనుమానాన్ని కలిగిస్తుంది. నిందితుడు నెం.11 నరేష్ కుమార్ రాత్రి 11.45 గంటలకు ముందే ఈ ఘటన గురించి పోలీసులకు సమాచారం అందించడంతో ఈ విషయం మరింత స్పష్టమైంది. అదేవిధంగా అతను ఆత్మారాం (పిడబ్ల్యు-1) తనపై చేసిన దాడిని గురించి దాఖలు చేసిన ఎఫ్ఐఆర్ ను త్రోసివేయుట, అలాగే నిందితుడు నం.11 నరేష్ కుమార్ పై ఆత్మారాం

(పిడబ్ల్యు-1) నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ను అణచివేయడం కూడా అనుమానాన్ని పెంచుతుంది.

31. రమేష్ బాబూరావు దేవస్కర్, మరియు ఇతరులు వర్సెస్ మహారాష్ట్ర రాష్ట్రం కేసులో ఈ కోర్టు చేసిన క్రింది పరిశీలనలను సూచించడం లాభదాయకమనుకుంటున్నాము.

" ఇటువంటి స్వభావం ఉన్న కేసులో రెండు వర్గాల మధ్య వైరం ఉన్నట్లు అంగీకరించబడుతున్నది. ఈ రకమైన పరిస్థితిలో మొదటి సమాచార నివేదిక ముందస్తుగా నమోదు చేయబడింది లేదా అన్నది తీవ్రంగా పరిగణలోనికి తీసుకోవలసిన అవసరం ఉంది. ప్రధమ సమాచార నివేదిక, ఈ రకమైన సందర్భములో గణనీయమైన సాక్ష్యం కానప్పటికి విలువైన సాక్ష్యాన్ని అందిస్తుంది. అనవసరమైన జాప్యం లేకుండా ప్రధమ సమాచార నివేదికను సమర్పించాలని పట్టుబట్టడానికి నేరం జరిగిన పరిస్థితులు, నిందితుల పేర్లు వారు పోషించిన పాత్రలు, ఉపయోగించిన ఆయుధాలకు సంబంధించి ముదస్తు సమాచారాన్ని పొందడం. అలాగే ప్రత్యక్ష సాక్షుల పేర్లు కూడా పార్టీల మధ్య విభేదాలు ఉన్న చోట మరియు ఒకరు లేదా మరొకరు మరణానికి దారి తీసిన సందర్భాలు ఉన్నప్పుడూ ఎఫ్ఐఆర్ ను తక్షమే నమోదు చెయ్యటం ముఖ్యం.

ఈ కోర్టు అభిప్రాయపడినట్లు, ఎఫ్ఐఆర్ ఒక గణనీయమైన సాక్ష్యం కాకపోయిన అది విలువైన సాక్ష్యము. ఎఫ్ఐఆర్ తక్షణమే నమోదు చేయటం వలన రెండు వర్గాల మధ్య జరిగే గొడవలలో ఎక్కువ మందిని ఇరికించటం పై అనుమానాలు తొలగిపోతాయి.

పార్టీల మధ్య వైరం ఉన్నప్పుడూ ఎఫ్ఐఆర్ వెంటనే నమోదు చేయటం ప్రాసిక్యూషన్ కేసుకు విశ్వనీయతను అందిస్తుంది.

32. నిస్సందేహంగా ప్రస్తుత కేసు ఆసక్తి గల సాక్షుల సాక్ష్యంపై ఆధారపడి ఉంటుంది. వారిలో ఇద్దరు గాయపడిన సాక్ష్యులు అనడంలో సందేహం లేదు. వడివేలు దేవర్ వర్సెస్ మద్రాసు రాష్ట్రం కేసులో ఈ కోర్టు ఈ విధంగా పేర్కొంది.

" అందువల్ల, మా అభిప్రాయం ప్రకారం, కోర్టు ఒక వాస్తవాన్ని నిరూపించడానికి లేదా రుజువు చేయడానికి అవసరమైన సాక్ష్యాల పరిమాణంతో కాకుండా నాణ్యతతో సంబంధం కలిగి ఉండటం ఒక బలమైన మరియు సుస్థిరమైన చట్ట నియమం. సాధారణంగా చెప్పాలంటే, ఈ సందర్భంలో మౌఖిక సాక్ష్యాన్ని మూడు వర్గాలుగా వర్గీకరించవచ్చు, అవి:

1. పూర్తిగా నమ్మదగినది.

2. పూర్తిగా నమ్మశక్యంగా లేనిది.

3. పూర్తిగా నమ్మదగినది కాదు లేదా పూర్తిగా నమ్మదగనిది కాదు.

12. రుజువు యొక్క మొదటి విభాగంలో న్యాయస్థానానికి ఏ విధమైన నిర్ధారణకు రావటానికి ఇబ్బంది ఉండదు- అది నింద లేదా పక్షపాత ధోరణి ఉందన్న అనుమానం,

అసమర్ధత మరియు అబద్దపు సాక్ష్యం మొదలగు వాటికి అతీతంగా ఉంటే కేవలం ఒకే వ్యక్తి సాక్ష్యంపై న్యాయస్థానం శిక్ష వేయవచ్చు లేక విడుదల చేయవచ్చు.

రెండవ విభాగంలో, న్యాయస్థానానికి ఏ విధమైన నిర్ధారణకు రావడానికి ఇబ్బంది ఉండదు. కేవలం మూడవ విభాగంలో మాత్రము న్యాయస్థానం జాగ్రత్తగా ఉండి, విశ్వసనీయమైన సాక్ష్యం, ప్రత్యక్ష లేదా పరిస్థితుల ద్వారా భౌతిక వివరాలతో ధృవీకరణ కోసం వెతకాలి.

33. పూర్తి నమ్మదగిన సాక్షి విభాగంలో ప్రాసిక్యూషన్ వారికి ఆ సాక్ష్యం ఆధారంగా నేరాన్ని శిక్షించడం కోసం ఒత్తిడి చేయడం ఎటువంటి ఇబ్బంది ఉండదు. " పూర్తిగా నమ్మదగని సాక్షి" విషయంలో కూడా ఏ విధమైన ఇబ్బంది ఉండదు ఎందువలనంటే పూర్తిగా నమ్మదగని సాక్షి యొక్క మౌకిక సాక్ష్యం పై ఏ విధమైన శిక్ష వేయడం జరగదు. మూడవ విభాగంలో, పాక్షికంగా నమ్మదగిన సాక్షితో నిజమైన ఇబ్బంది కలుగుతుంది. అటువంటి కేసులలో న్యాయస్థానం అప్రమత్తముగా ఉండి ధాన్యం నుండి పొట్టును వేరు చేసి, విశ్వసనీయమైన ప్రత్యక్ష మరియు పరోక్ష సాక్ష్యం యొక్క ధృవీకరణ కోరాలి.

34. నిస్సందేహంగా, ఈ కేసులో పిడబ్ల్యూ 2 మరియు పిడబ్ల్యూ 9 గాయబడిన సాక్షులు. అందువలన వారి యొక్క ఉనికిని సందేహించలేము. కానీ పైన గమనించిన విధంగా మునుపటి శతృత్వం నిరూపణ జరిగిన క్రమంలో తప్పుడుగా ఇరికించే ప్రయత్నాన్ని మనం త్రోసిపుచ్చలేము. ప్రస్తుత కేసులో నిందితుడు నెం. 12 పల్టన్ జండ్డే కుటుంబం మొత్తాన్ని

కేసులో ఇరికించడం జరిగింది. పిడబ్ల్యూ 2 తన సాక్షంలో నిందితుడు గుర్తించి, మరియు అతని బంధువులను గుర్తించింది కానీ వారి పేర్లు ఆమెకు గుర్తులేవు. కాబట్టి మొత్తం పల్టన్ జంగ్డే కుటుంబాన్ని కేసులో ఇరికించారనడానికి అవకాశం లేకపోలేదు.

35. 35. పైన చర్చించినట్లుగా నంద్ లాల్, భగవత్ మరియు రామ్ దులార్ ల పేర్లు ఎఫ్ఐఆర్ కంటే ముందు దాఖలు చేసిన విలీన నివేదికలో కనబడలేదు. అదే విధంగా వారి పేర్లు శవ పంచనామా లో కానీ స్థల పంచనామా లో కానీ కనబడలేదు. ఎఫ్ఐఆర్ దాఖలు చేయడంలో జరిగిన జాప్యాన్ని పరిగణనలోనికి తీసుకుంటూ, నిందితుల పేర్లు సంబంధిత పత్రాలలో ప్రస్తావించకపోవడాన్ని గమనిస్తే నిందితులను తప్పుగా ఇరికించే ప్రయత్నం చేస్తున్నారన్న వాదాన్ని త్రోసిపుచ్చలేము. మా యొక్క దృష్టిలో, తగినంత సాక్ష్య ధృవీకరణ కాకుండా, ఆసక్తి గల సాక్షులు మౌఖిక సాక్ష్యము ఆధారంగా నిందితులను దోషులు గా నిర్ధారించడం తగదు.

36. 36. ప్రాసిక్యూషన్ వారు బలిరామ్ సాహు (పిడబ్ల్యూ 3) ఇందర్ సాహు (పిడబ్ల్యూ 5), జీవల్ లాల్ (పిడబ్ల్యూ 6) మరియు బుదేరామ్ (పిడబ్ల్యూ 8) లను విచారించారు. వీరిలో ఎవరు కూడా ప్రాసిక్యూషన్ కేసుకు మద్దతు పలకలేదు. పిడబ్ల్యూ 2, 9 మరియు 13 ప్రకారం, సాక్షి చివరకు బలిరామ్ సాహు (పిడబ్ల్యూ 3) గాయపడిన వారిని బలోడ బజార్ తీసుకొని వెళ్లడానికి ట్రాక్టర్ ఏర్పాటు చేశాడు. కానీ అతను మంగ్తిన్ బాయి (పిడబ్ల్యూ 2) తన వద్దకు వచ్చి సంఘటన గురించి తెలియచెప్పింది. కాని ఆమె ఏ ముద్దాయి మృతిని మరియు

గాయపడిన వారి పై దాడి చేసి గాయపరిచారో చెప్పలేదు. కాబట్టి మా దృష్టిలో పైన పేర్కొన్న అప్పీలుదారుల సందేహాల యొక్క ప్రయోజనం పొందే హక్కు ఉంటుంది.

37. అందువల్ల, అప్పీలుదారులైన నంద్ లాల్, భగవత్, రామ్ దులార్ మరియు నరేశ్ కుమార్ లను సందేహము యొక్క ప్రయోజనం పొందే హక్కు ఉందని మేము భావిస్తున్నాము.

38. ఫలితంగా మేము ఈ క్రింది ఉత్తర్వులు ఇస్తున్నాము.

(i) అప్పీళ్ళు అనుమతించబడ్డాయి.

(ii) బిలాస్పూర్, ఛత్తీస్ ఘడ్ హైకోర్టు డివిజన్ బెంచ్ తేదీ 11.11.2014 నాటి తీర్పు మరియు ఉత్తర్వులు మరియు ట్రయల్ కోర్టు యొక్క తేదీ 24.05.2008 నాటి తీర్పు మరియు ఉత్తర్వులను త్రోసిపుచ్చి, రద్దు చేయడమైనది.

(iii) అప్పీలుదారులను వారిపై ఆరోపించబడిన నేరముల నుండి నిర్దోషులుగా విడుదల చేయడమైనది. వారు ఇంకా కేసులలో అవసరం లేకపోతే వెంటనే విడుదల చేయమని ఆదేశించడమైనది.

39. పెండింగులో ఉన్న దరఖాస్తులు, ఏమైనా ఉంటే అవి పరిష్కరించబడతాయి.

40. తీర్పును ముగించే ముందు రికార్డులో 8 నుండి 10 ముద్దాయిల తరపున వాదించిన న్యాయవాది శ్రీ వికాస్ ఉపాధ్యాయ్ ప్రతివాదియైన రాష్ట్రం తరపున వాదించిన న్యాయవాది సుమీర్ సోది లకు వారి యొక్క విలువైన తోడ్పాటుకు మా యొక్క ప్రశంసను రికార్డులో నమోదు చేస్తున్నాము. 11 వ నిందితుడిని అమికస్ క్యూరీ గా సర్వోన్నత న్యాయస్థానం

లీగల్ సర్వీసెస్ అథారిటి వారు నియమించిన న్యాయవాది శ్రీ రెంజిత్ ఎం మరార్ చేసిన కృషిని ప్రత్యేకంగా ప్రస్తావించాల్సిన అవసరం ఉంది.

...న్యాయమూర్తి [బి. ఆర్.గవాయి]

... న్యాయమూర్తి [విక్రమ్ నాథ్]

... న్యాయమూర్తి [సంజయ్ కరోల్]

న్యూ ఢిల్లీ.

తేదీ 14.03.2023.